జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
సోమవారం 12 అక్టోబర్ 2026 పేజీలు:13



## వైభవంగా తుల్జాభవాని అమ్మవారి శోభాయాత్ర

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ పట్టణంలో ఆదివారం తుల్జాభవాని అమ్మవారి శోభాయాత్ర ఆదివారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మిగతా 2 లో..

# గద్వాలలో ఘనంగా జిల్లా దశాబ్ది వేడుకలు

## - కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం.. ప్రభుత్వ మెడికల్ కాలేజీ సందర్శన





**గద్వాల అక్టోబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, రాష్ట్ర నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, కురవ పల్లయ్య తదితరులు పాత బస్టాండ్‌లోని వైఎస్సార్ చౌక్ వద్ద తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. తదనంతరం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీని సందర్శించి, అక్కడి సిబ్బందితో మాట్లాడారు. గులాబీ మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 2 లో..




# పట్టభద్రుల ఓటరు నమోదుపై కాంగ్రెస్ గురి..!

- పార్టీ బలోపేతానికి కార్యాచరణ.. అర్హులైన ప్రతి పట్టభద్రుడి నమోదు బాధ్యత కార్యకర్తలదే - భూత్పూర్‌లో డీసీసీ విస్తృతస్థాయి సమావేశం.. దిశానిర్దేశం చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి

**మహబూబ్‌నగర్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో):**

కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతోపాటు, రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కల్లో పార్టీ అభ్యర్థి విజయానికి పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి పిలుపు నిచ్చారు. మిగతా 2 లో..

# ఆలూరులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బి.కృష్ణమోహన్ రెడ్డి

**గట్టు అక్టోబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

గట్టు మండలం ఆలూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని గద్వాల ఎమ్మెల్యే బి.కృష్ణమోహన్ రెడ్డి, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు, గద్వాల మున్సిపల్ వైస్ చైర్మన్ బి.శంకర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి.కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. మిగతా 2 లో..



# గద్వాలలో ఘనంగా జిల్లా దశాబ్ది వేడుకలు

మొదటిపేజీ తరువాయి

జిల్లా ఏర్పాటుతో ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని వివరించారు.ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ,ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా ఉన్న నడిగడ్డకు జోగులాంబ గద్వాల జిల్లా ఏర్పాటు ద్వారా అభివృద్ధి అవకాశాలు పెరిగాయని అన్నారు.2016 అక్టోబర్ 11న కేసీఆర్ ప్రభుత్వం జోగులాంబ అమ్మవారి పేరుతో జోగులాంబ గద్వాల జిల్లాను ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు.ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఏర్పాటు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు.జిల్లా ఏర్పాటు చేయడమే కాకుండా నూతన కలెక్టరేట్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ,నర్సింగ్ కాలేజీ,ఎస్పీ కార్యాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాలను జిల్లాలో ఏర్పాటు చేయడం ద్వారా అభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు.కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఈ ప్రాంతంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి అభివృద్ధి దిశగా నడిపించిన కేసీఆర్‌కు ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజారెడ్డి,కోటేష్,కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్,సంటెన్న,గువ్వల గోపాల్,నరసింహులు,మోహన్ యాదవ్,కమ్మరి రాము,సర్పంచ్ సాకి దేవిడ్,యూసఫ్, రామకృష్ణ,లక్ష్మీకాంత్ రెడ్డి,బీచుపల్లి,చక్రీధర్ రెడ్డి,అల్లపాడు ప్రతాప్,వెంకటేష్ నాయుడు,భరత్ సింహారెడ్డి,రంజిత్ కుమార్,లక్ష్మారెడ్డి,సామెలు,వినయ్,రాముడు, అరవింద్,మాలిక్,నవీన్,యుగేందర్,అంజి,రాము,తిమ్మప్ప,మహేష్,లక్ష్మణ్,రంగస్వామి,రాఘవేంద్ర,ప్రవీణ్,తిమ్మారెడ్డి,అశోక్ తదితర నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధ లతో భవాని దీక్ష....

**మహమ్మదాబాద్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**

మహమ్మదాబాద్ మండలంలో ని ముందలి తాండా లో శరన్నవురాత్రుల ఉత్సవాల్లో భాగంగా పలువురు భవాని భక్తులు భవాని దీక్ష తీసుకున్నారు. సర్పంచ్ అంజ్యా నాయక్ తో పాటు తో పాటు తాండా వాసులు భవాని అమ్మ వారి విగ్రహానికి పూజలు చేశారు.తమ ఆరాధ్య దైవమైన భవాని మాత పూజలు జరపడం మా అదృష్టం గా భావిస్తామని వారన్నారు ఈ కార్యక్రమం లో శ్రీనివాస్, శివ, బన్యా, రమేష్, గోవిందు, నార్యా, మోహన్, ఆంజనేయులు, రమేష్, రాజన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఓటరు నమోదుపై కాంగ్రెస్ గురి.!

మొదటిపేజీ తరువాయి

అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించడంపై నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లో డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.




### పట్టభద్రుల ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

సమావేశంలో ఏపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఓటరు నమోదు ప్రక్రియ కీలకమని పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి, నిబంధనల ప్రకారం ఓటరుగా నమోదు చేయించేందుకు నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, పార్టీ శ్రేణులు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. గ్రామాలు, మండలాల వారీగా కార్యాచరణ రూపొందించుకుని, అర్హులైన పట్టభద్రులకు అవసరమైన అవగాహన కల్పిస్తూ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

### క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం:

సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామ-మండల స్థాయి కమిటీల పనితీరు, నాయకులు-కార్యకర్తలకు అప్పగించిన బాధ్యతల నిర్వహణ, భవిష్యత్తులో చేపట్టాల్సిన పార్టీ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీ శ్రేణులంతా క్రమశిక్షణతో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని నాయకులు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి సంబంధిత స్థాయిలో కృషి చేయడం ద్వారా పార్టీపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. గ్రామాలు, మండలాల వారీగా పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయడంతోపాటు, వివిధ విభాగాల నాయకుల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పార్టీకి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి జాహిర్ అక్తర్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు లింగం నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పసుల రాజు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు తిరుపతి, జిల్లా మత్స్య పారిశ్రామిక విభాగం అధ్యక్షుడు గోనెల శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు అనుపాటి శేఖర్, డాక్టర్స్ సెల్ నాయకుడు రామ్మోహన్ రెడ్డి, భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ గౌడ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీతోపాటు డీసీసీ కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, వివిధ విభాగాల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలూరులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బి.కృష్ణమోహన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

అంబేద్కర్ కొందరివాడు కాదని,అందరివాడని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు,సమాన అవకాశాలు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు.యువత అంబేద్కర్ ఆశయాలు,ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు.రిజర్వేషన్ల ద్వారా వెనుకబడిన వర్గాలకు రాజకీయ,ఆర్థిక,సామాజిక రంగాల్లో అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అశోక్,కన్నా, ఇమ్మానియేల్,పరుష,కేటీ దొడ్డి మండల ఇన్‌చార్జి గువ్వలదిన్నె జాంబయ్య,ధరూర్ మండల అధ్యక్షుడు అబ్రహం,రంగస్వామి,ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు దిందప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తుల్జాభవాని అమ్మవారి శోభాయాత్ర

మొదటిపేజీ తరువాయి

పట్టణంలోని సాయిబాబా దేవాలయం నుంచి ప్రారంభమైన శోభా యాత్ర పట్టణ పురవీధులగుండా ఉత్సాహంగా సాగింది.భక్తులు,మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని హారతులు సమర్పిస్తూ ఘన స్వాగతం పలికారు.ఊరేగింపు సాగిన మార్గమంతా భక్తులతో సందడిగా మారింది.అనంతరం బొడ్రాయి సంత బజార్‌లో అమ్మవారిని ప్రతిష్ఠించారు.ఈ కార్యక్రమంలో అరెకటిక సంఘం సభ్యులు తుల్జాభవాని వారియర్స్ యూత్ ప్రెసిడెంట్ హాదేకర్ కరణ్ లాల్,నవీన్,సంతోష్,రాఘవ,భవాని ప్రసాద్,గోవింద్ జి,కిషన్, చరణ్,క్రిష్,అనిరుధ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి డివిజన్, మండల స్థాయి ప్రజావాణి రద్దు

**గద్వాల అక్టోబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఈనెల 12న డివిజన్,మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం పంటల బాగోగులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడనున్న నేపథ్యంలో పలు శాఖల అధికారులు రైతు వేదికల్లో విధులు నిర్వహించనున్నారనీ చెప్పారు.ఈ సందర్భంగా మండల,డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.



# కీర్తిశేషులు ఎం. శ్రీరామ్ రెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా ఉచిత రక్త శిబిరం

## - ఉచిత రక్త శిబిరాన్ని ప్రారంభించి నివాళులర్పించిన
## - అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు

**ఆలంపూర్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండల కేంద్రంలో బీఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు ఎం. శ్రీరామ్ రెడ్డి మూడవ వర్ధంతిని పురస్కరించుకుని గ్రామ ప్రజల కోసం ఉచిత వైద్య





శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు హాజరై, శ్రీరామ్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ,శ్రీరామ్ రెడ్డి వంటి గొప్ప నాయకుడిని కోల్పోవడం తీరని లోటు. ఆయన జ్ఞాపకార్థం వర్ధంతి రోజున ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం" అని అన్నారు. ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా శ్రీరామ్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్.ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మల్దకల్ వాసవి ఆలయంలో బాలా త్రిపురసుందరీ దేవిగా అమ్మవారి అలంకరణ

**మల్దకల్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని బాలా త్రిపురసుందరీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు.బాలా త్రిపురసుందరీ దేవి లలితా మహా త్రిపురసుందరి అమ్మవారి బాల స్వరూపంగా భక్తులచే ఆరాధించబడుతుందని ఈ సందర్భంగా వివరించారు.శ్రీవిద్య ఉపాసనలో బాలా త్రిపురసుందరీ ఆరాధనకు విశిష్టమైన స్థానం ఉందని,అమ్మవారి ఉపాసన ద్వారా జ్ఞానం,మేధాశక్తి,సృజనాత్మకతతో పాటు అభీష్టసిద్ధి కలుగుతాయని భక్తుల విశ్వాసమని పేర్కొన్నారు.నాలుగు చేతులతో దర్శనమిచ్చే బాలా త్రిపురసుందరీ దేవి చేతుల్లో అక్షమాల,పుస్తకం, వరదముద్ర, అభయముద్రలు ఉంటాయి.పుస్తకం సర్వశాస్త్రాలకు,అక్షమాల అక్షరశక్తికి, మంత్రశక్తికి ప్రతీకలుగా భావిస్తారు.వరదముద్ర భక్తుల కోరికలు నెరవేరడానికి, అభయముద్ర భయాలను తొలగించి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించడానికి సంకేతాలుగా చెబుతారు.బాల్యదశలోని ధారణాశక్తి,స్మరణశక్తి, స్ఫురణశక్తి విశిష్టతను సూచించే అమ్మవారి బాల స్వరూపాన్ని ఆరాధించడం ద్వారా జ్ఞానస ంపదను పొందవచ్చని భక్తులు విశ్వసిస్తారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మనసాని నాగరాజు,మండల అధ్యక్షుడు ఇల్లూరి గంగాధర్,గౌరవ అధ్యక్షుడు ఇల్లూరి నాగరాజు,అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బాదాం శ్రీనివాసులు, యువజన సంఘం అధ్యక్షుడు గనేకల్ వీరేష్,అవోపా సంఘం అధ్యక్షుడు నరహరి వెంకటేష్,మహిళా సంఘం అధ్యక్షురాలు బాదాం లక్ష్మీదేవమ్మ,కమిటీ సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి ప్రార్థివదేహాలకు నివాళులర్పించిన బిఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి

## - బిబాసు హనుమంతు నాయుడు బి

**ఆలంపూర్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

గద్వాల నియోజకవర్గం గట్టు మండలం ఇందువాసి గ్రామంలో శనివారం ఉదయం కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లాలో కూలి పనుల కోసం వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఎం. నాగన్న మరియు ఏసేపు ప్రార్థివ దేహాలకు పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించారుఈ సందర్భంగా పొట్టకూటి కోసం వలస వెళ్లిన సమయంలో ఇందువాసి గ్రామానికి చెందిన 35 మంది కూలీలు ఘోర రోడ్డు ప్రమాదం జరగడం చాలా బాధాకరమని అన్నారు.. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. అదేవిధంగారెండు రాష్ట్ర ప్రభుత్వాలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వీరివెంట, సర్పంచులు,పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.....







# మళ్లీ మొదలైన అక్రమ కట్టడాలు పట్టించుకోని మునిసిపాలిటీ అధికారులు

- షాపుల ముందు ఫుట్పాత్ స్థలాన్ని ఆక్రమించి కట్టిన వాటిని తొలగించిన మున్సిపల్ అధికారులు
- యధావిధిగా కట్టడాలు మొదలుపెట్టిన షాప్ యజమాలు
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే అంటున్న పట్టణ ప్రజలు

**ఆలంపూర్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి**

గద్వాల పురపాలక సంఘం పరిధిలో గల మున్సిపాలిటీ స్థలాలను ఆక్రమించి కట్టడాలు కట్టిన వాటిని గత కొన్ని రోజుల క్రిందట మున్సిపల్ అధికారులు మరియు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో తొలగించడం జరిగింది.అయితే గద్వాల కొత్త బస్టాండ్ ఎదురుంగా ఒక టీ స్టాల్ యజమాని మరియు టీవీ షాప్స్ సాంసంగ్ షాప్ యజమానులు మరల మున్సిపాలిటీ స్థలాన్ని ఆక్రమించి యధావిధిగా కట్టడాలు మొదలుపెట్టారు. మున్సిపాలిటీ స్థలాలను కబ్జా చేసిన వాటిని తొలగిస్తే మరల అట్టి మున్సిపాలిటీ స్థలంలో ముందుకు జరిగి కట్టడాలు మొదలు పెట్టడం వల్ల ట్రాఫిక్ కు అంతరాయం కలిగే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**వార్త సేకరణ...**
**రామాంజనేయులు దీ=ఖ న్యూస్ రిపోర్టర్ గద్వాల**

# మల్దకల్‌లో ఘనంగా జిల్లా దశాబ్ది ఉత్సవాలు

- కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ నాయకులు

**మల్దకల్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మల్దకల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు మండల పార్టీ నాయకులు బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణలో కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా 2016 అక్టోబర్ 11న కేసీఆర్ ప్రభుత్వం జోగులాంబ గద్వాల జిల్లాను ఏర్పాటు చేసింది. జిల్లా ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌దొడ్డి సర్పంచ్ సత్యాన్న,డి.శేఖర్ నాయుడు, తిరుమలేష్,రమేష్,హరిబాబు,లక్ష్మీనారాయణ,తిమ్మప్ప,రాముడు, నరసింహులు,గోవిందు,వీరేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





# దేవి నవరాత్రుల సందర్భంగా, గ్రామంలో, కొలువుదీరిన దుర్గమ్మ తల్లి.



**ఆలంపూర్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో, దేవీ నవరాత్రుల భాగంగా, గ్రామ పెద్దల సహకారంతో, గ్రామంలో రెండవసారి అమ్మవారి ప్రతిష్ట ఘనంగా నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వ హించారు. అదేవిధంగామొదటి రోజైనా,బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో ప్రజలకు దర్శనమిచ్చారు. అమ్మవారి నైవేద్యంగా, కదంబం రవ్వ కేసరి ప్రసాదంగా సమర్పించి. ఘనంగా పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువ కులు స్త్రీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# జాతీయ బీసీ కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసిన డా. వెన్న ఈశ్వరప్ప

**తెలంగాణలోని 28 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని వినతి**



**గండిడ్ (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సాధన సమితి చైర్మన్ డా. వెన్న ఈశ్వరప్ప ఆదివారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో జాతీయ బీసీ కమిషన్ చైర్‌పర్సన్ సాధ్వి నిరంజన్ జ్యోతిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను సన్మానించి, తెలంగాణ రాష్ట్రంలోని బీసీలు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్రానికి చెందిన 28 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ఆయా కులాలకు చెందిన ప్రజలకు కేంద్ర ప్రభుత్వ విద్యా, ఉద్యోగ అవకాశాల్లో తగిన ప్రయోజనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యతో కలిసి బీసీల హక్కులు, సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య కేంద్రంలో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాలకు చెందిన రాష్ట్ర నాయకులు పాల్గొన్నార.

# జీ తెలుగు'దసరా విజయలక్ష్మి బంపర్ డ్రా' వేదికపై గద్వాల లక్ష్మణ్

## - బాలకృష్ణ 'లక్ష్మీ నరసింహ' సినిమాలోని పవర్‌ఫుల్ డైలాగ్‌తో ఆకట్టుకున్న లక్ష్మణ్

**గద్వాల అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):**




జీ తెలుగు టీవీ ఛానల్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'దసరా విజయలక్ష్మి బంపర్ డ్రా' కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన రిపోర్టర్ లక్ష్మణ్ (లక్ష్మీనారాయణ) ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆయనకు వేదికపై డైలాగ్ చెప్పే అవకాశం కల్పించగా,తనదైన శైలిలో సంభాషణను వినిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.నిర్వాహకుల ఆహ్వానం మేరకు వేదికపైకి వచ్చిన లక్ష్మణ్.. ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ నటించిన 'లక్ష్మీ నరసింహ' సినిమాలోని ప్రసిద్ధ పవర్‌ఫుల్ డైలాగ్‌ను గంభీరమైన స్వరంతో చెప్పారు.ఆయన డైలాగ్ చెబుతున్న సమయంలో వేదికపై ఉన్న యాంకర్లతో పాటు ప్రేక్షకులు చప్పట్లు,ఈలలతో ఉత్సాహంగా స్పందించారు.జీ తెలుగు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లాకు చెందిన లక్ష్మణ్ తన ప్రతిభను ప్రదర్శించడం పట్ల తోటి పాత్రికేయులు, స్థానికులు, నందమూరి బాలకృష్ణ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.



# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం.. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

**- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**

**మాగనూర్, అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):**

మాగనూరు మండలం నెరడగం గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా కురువ శ వెంకటరాములు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇంట్లోని బంగారం, వెండి, నగదు, బియ్యం, నిత్యావసర వస్తువులతో పాటు ఇంటి సామగ్రి మొత్తం అగ్నికి ఆహుతైంది. దీంతో బాధిత కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూసింది.ఈ ఘటన గురించి తెలుసుకున్న మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి పరామర్శించారు. అగ్నిప్రమాదం జరిగిన తీరును, కాలిపోయిన ఇంటి పరిస్థితులను పరిశీలించి, బాధిత కుటుంబానికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలను తెలియజేశారు.

**బాధిత కుటుంబానికి ప్రభుత్వ సాయం అందించాలి**

అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, జరిగిన నష్టాన్ని అంచనా వేసి తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించి, వారు తిరిగి సాధారణ జీవనం సాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





# తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ లో ప్రపంచ గుర్తింపు

## -జిల్లా అధ్యక్షుడు తెప్ప శ్రీనివాస్ కు దక్కిన గౌరవం

## -జస్టిస్ అనిల్ కుమార్ చేతులమీదుగా గేమ్ చేంజర్ అవార్డు స్వీకరణ

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)**




రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ బంజారా హిల్స్ లోని ప్రసాద్ ఫిల్మ్ ఛాంబర్లో విశ్వగురు వరల్డ్ రికార్డు మరియు ప్రైమ్ 9 న్యూస్ అధ్యర్యంలో వివిధ రంగా ల్లో ఉత్తమ ప్రతిభకనబరిచి సేవలందించిన వారికి గేమ్ చేంజర్ 2026 అవార్డులను అందచేశారు.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో అధ్యక్షుడు లయన్ తెప్ప శ్రీనివాస్ ఆగష్టు 09-2026 లో గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన తైక్వాండో పోటీలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించినందుకుగాను విశ్వగురు వరల్డ్ రికార్డు వారి అధ్యర్యంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్.జుకంటి అనిల్ కుమార్ చేతులు మీదుగా మార్షల్ ఆర్ట్స్ లో ప్రతిభ కనపరిచినందుకు ప్రతిష్టాత్మక గేమ్ చేంజర్ అవార్డు 2026 తో సత్కారించి,సన్మానించారు.ఈ సందర్భంగా జస్టిస్. అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతిభావంతులను ప్రోత్సహించడం మహోన్నత కార్యక్రమామని,ఆదిశగా విశ్వగురు వరల్డ్ రికార్డ్ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.-గేమ్ చేంజర్ అవార్డు దక్కడం అదృష్టం-డాక్టర్.తెప్ప శ్రీనివాస్ అనంతరం గిన్నిస్ వరల్డ్ అవార్డు గ్రహీత తెప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలనుండి మార్షల్ ఆర్ట్స్ లో విశేష సేవలను అందిస్తూ ప్రస్తుతం తైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఉంటూ మాస్టర్ రవికుమార్,మాస్టర్ స్వాతి అధ్యర్యంలో విద్యార్థులకు ఉచితశిక్షణ ఇస్తూ విద్యార్థులను జిల్లా, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు అనేక గోల్డ్ మెడల్ సాధిచడం లో కృషి చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అ న్నారు.తైక్వాండో శిక్షణద్వారా యువతలో క్రమశిక్షణ,ఆత్మవిశ్వసం,ఆరోగ్యం,ఆత్మరక్షణవంటి విలువలను పెంపొదించేందుకు కృషి చేస్తున్నానని,ఈరోజు నాకు లభించిన ఈ గౌరవం మరింత మంది యువతకు మార్టియల్ ఆర్ట్స్ తై క్వాండో ద్వారా స్ఫూర్తి అందించడానికి అంకితం చేస్తున్నానని అ న్నారు.ఈ అవార్డు తై క్వాండో డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ కు వచ్చినందుకు డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ మాస్టర్ రవికుమార్,ట్రెజరర్ మాస్టర్ స్వాతి,తై క్వాండో విద్యార్థులు హర్షము వ్యక్తం చేసారు.

# 24 గంటల కరెంటు హామీ ఏమైంది?

## రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి వినిపించడం లేదా?

## లోవోల్టేజీతో మోటార్లు కాలిపోతున్నాయి.. కరెంటు కోతలతో పంటలు ఎండిపోతున్నాయి

## రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేపడతాం

**గండీడ్(ప్రజా జ్యోతి):**

బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కిష్టారెడ్డి గండీడ్, ప్రజా జ్యోతి: గండీడ్ మండలంలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కిష్టారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న కరెంటు కష్టాలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గి పంటలు ఎండిపోతుంటే, మరోవైపు విద్యుత్ కోతలు, లోవోల్టేజీ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.లోవోల్టేజీతో మోటార్లు కాలిపోతున్నా పట్టించుకునే వారేరీ?వ్యవసాయ బోర్లపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్న రైతులకు లోవోల్టేజీ సమస్య తీవ్ర ఇబ్బందిగా మారిందని కిష్టారెడ్డి పేర్కొన్నారు. సరైన వోల్టేజీ లేక మోటార్లు కాలిపోతున్నాయని, వాటి మరమ్మతులకు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని తెలిపారు. ఇప్పటికే పెట్టుబడుల కోసం అప్పులు చేసిన రైతులకు మోటార్ల మరమ్మతుల భారం మరింత ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. విద్యుత్ కోతల కారణంగా పంటలకు సకాలంలో నీరు అందక ఆరుతడి పంటలు సైతం ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతులు మొరపెట్టుకున్నా స్పందించే అధికారి లేరా?రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ, పరిష్కారం దొరకడం లేదని కిష్టారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో రైతులు పొలాల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోందన్నారు. సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల ఇబ్బందులను తెలుసుకోవాల్సిన అధికారులు స్పందించాలని, విద్యుత్ సరఫరాలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నాయకులకు రైతుల కష్టాలు కనిపించడం లేదా?రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కిష్టారెడ్డి డిమాండ్ చేశారు. రైతుల గోస ప్రభుత్వ పెద్దలకు వినిపించడం లేదా? పంటలు ఎండిపోతుంటే పట్టించుకునే వారేరీ? అని ప్రశ్నించారు. "ఎద్దు ఏడ్చిన వ్యవసాయం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదనే సామెతను పాలకులు గుర్తుంచుకోవాలి" అని అన్నారు.రైతులు తమ కష్టార్జితాన్ని, అప్పుగా తెచ్చిన పెట్టుబడులను పంటలపై వెచ్చిస్తారని, చివరి దశలో విద్యుత్ సమస్యలతో పంటలు దెబ్బతింటే వారి పరిస్థితి దయనీయంగా మారుతుందని తెలిపారు. రైతు కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలవాలని, కేవలం హామీలకే పరిమితం కాకుండా ఆచరణలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.తక్షణమే స్పందించాలి.. లేకుంటే రైతులతో కలిసి ఆందోళన!గండీడ్ మండలంలోని రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అందించాలని, లోవోల్టేజీ సమస్యను నివారించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కిష్టారెడ్డి డిమాండ్ చేశారు. కాలిపోయిన మోటార్లు, విద్యుత్ సరఫరా అంతరాయాలతో నష్టపోతున్న రైతుల సమస్యలను అధికారులు పరిశీలించాలని కోరారు. పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి రాకముందే ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు



చేపడతామని కిష్టారెడ్డి హెచ్చరించారు. రైతుల కష్టాలను గుర్తించి, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతో పాటు పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అట్టహాసంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి వేడుకలు.

**పెబ్బేరు అక్టోబర్11 ప్రజాజ్యోతి**

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభ మయ్యాయి. అందులో భాగంగా ఆర్యవైశ్య మహిళలు, పురుషులు, యువతీ యువకులు, చిన్నారులు పెబ్బేరు పట్టణంలోని హై స్కూల్ వద్దనున్న భక్తాంజనేయ స్వామి ఆలయం నుంచి అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పాటు కలశాలతో ఊరేగిస్తూ వాసవి మాత ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయ అర్చకులు కిట్టు స్వామి అమ్మవారికి మంగళహారతి నీరాజనం ఇచ్చి భక్తులకు తీర్థ, ప్రసాదాలు వితరణ చేశారు. అదేవిధంగా ఆలయంలో పలువురు దంపతులు, ఆర్యవైశ్య మహిళలు, పురుషులు, భక్తులు అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు భక్తులకు శ్రీ బాలా త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.



# హజ్రత్ షేక్ అలీషా 40వ ఉర్సు మహోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు అక్టోబర్11 ప్రజాజ్యోతి**

పెబ్బేరు పట్టణంలో హజ్రత్ షేక్ అలీషా 40వ ఉర్సు మహోత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. ఈ వేడుకల్లో వనపర్తి శాసనసభ్యుడు తుడి మెగారెడ్డి, ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించి చాదర్ సమర్పించారు. అనంతరం వనపర్తి శాసనసభ్యుడు తుడి మెగా రెడ్డి మాట్లాడుతూ... మతసామ్రాస్యానికి, సర్వమత సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల్లో ఐక్యతను, శాంతిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. హజ్రత్ షేక్ అలీషా ఆశీస్సులు పట్టణ ప్రజలందరిపై ఉండాలని, అందరూ సుఖశాంతులతో, సిరులతో వర్ధిల్లాలని ఆ దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రామ్ రెడ్డి తాటికొండ కృష్ణ, జమ్ములమ్మ, చెల్లిమిళ్ల శివ, దయాకర్ రెడ్డి,షకీల్, రాములు యాదవ్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, రంజిత్ కుమార్, రణధీర్ రెడ్డి మాజీ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, రాజేష్, మల్లేష్, అసద్, సద్దాం, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
సోమవారం 12 అక్టోబర్ 2026

# డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం...

## - డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి

## - బి బాసు హనుమంతు నాయుడు బి







**ఆలంపూర్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

గద్వాల నియోజకవర్గం గట్టుమండలంఆలూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహా విష్కరణ కార్యక్రమంలో బాసు హనుమంతు నాయుడు పాల్గొని, ఆయన విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు.అనంతరం, బాసు హనుమంతు నాయుడు కి కమిటీ సభ్యులు పూలే బొక్కె ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు..

**అదేవిధంగా,వితంతువులకు చీరలను పంపిణీ చేశారు..**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు.భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.అటువంటి మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అని అన్నారు..అదేవిధంగా.అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడిచి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో కెసిఆర్ దళిత బంధు పథకంవంటి పథకాలను ఎన్నో అమలు చేశారని గుర్తు చేశారు..ఈ కార్యక్రమంలో సర్పంచులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# పూల పండుగతో పులకించిన కలెక్టరేట్ ప్రాంగణం!

## - ఐడీఓసీలో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలు..

## ఉత్సాహంగా పాల్గొన్న మహిళా ఉద్యోగులు

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా ఆడిపాడుతూ పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పూల సోయగాలు, బతుకమ్మ పాటలు, మహిళల సందడితో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో ముడిపడిన జీవన సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉద్యోగులంతా కలిసి జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకల్లో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి (ఆర్‌సీఓ), జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (డీఎంహెచ్‌ఓ) కార్యాలయ సిబ్బంది, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్), మెడికల్ డైరెక్టర్ కార్యాలయం, జడ్చర్ల ఏరియా ఆసుపత్రి సిబ్బంది, పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఉత్సాహంగా నిర్వహించడంతో ఉద్యోగుల్లో పండుగ వాతావరణం నెలకొంది.



# గ్రామీణ మహిళల సంక్షేమానికి పెద్దపీట

## - రుసుంపల్లిలో మహిళా సంఘ భవన నిర్మాణానికి ఘనంగా భూమిపూజ

**గండీడ్ (ప్రజాజ్యోతి):**



గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం కోసం మహిళా సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా రుసుంపల్లి గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. గ్రామ మహిళా పరస్పర సహాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.మహిళా సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవడానికి, పొదుపు కార్యక్రమాలు కొనసాగించడానికి, స్వయం ఉపాధి అవకాశాలపై చర్చించుకోవడానికి శాశ్వత భవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడంతో పాటు స్వయం సమృద్ధి సాధించేందుకు మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత విస్తరించడం, మహిళలకు ఆర్థికంగా చేయూతనివ్వడం, సంఘాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడం ఈ భవనాల నిర్మాణ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు సొంత భవనం అందుబాటులోకి రావడం వల్ల గ్రామస్థాయిలో సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతగల గౌరమ్మ, ఉపసర్పంచ్ కోస్గి అంజమ్మ, గ్రామ వార్డు సభ్యులు, మహిళా సంఘం అధ్యక్షురాలు బి. సత్యమ్మ, కార్యదర్శి ఎన్. లక్ష్మి, కోశాధికారి పి. మొగులమ్మ, గ్రామ సంస్థ ప్రతినిధి ఎం. పద్మమ్మ, మరో మహిళా సంఘం అధ్యక్షురాలు టి. నర్సమ్మ, కార్యదర్శి బి. రేణుక, కోశాధికారి కె. సునీత, గ్రామ సంస్థ ప్రతినిధి కె. రామంజ, గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చాకలి నరసింహులు, భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడు చిట్యాల యాదగిరి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూముల పరిరక్షణ, సాగు చేసిన శనగ పంట ధ్వంసం ఘటనపై సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయండి.

**పెబ్బేరు అక్టోబర్11 ప్రజాజ్యోతి**

వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలం, గుమ్మడం గ్రామానికి చెందిన వితంతువు శ్రీమతి బాడే చెన్నమ్మ గారి కుటుంబానికి సంబంధించిన పూర్వీకుల వ్యవసాయ భూముల విషయంలో నెలకొన్న వివాదం, అనుమతి లేకుండా భూమిలోకి ప్రవేశించి జోక్యం చేసుకున్నారనే ఆరోపణలు, సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసి భూమిని స్వాధీనం చేసుకున్నారనే ఆరోపణలు, అలాగే సాగులో ఉన్న శనగ పంటను ధ్వంసం చేశారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఆదివారం, 11-10-2026న గుమ్మడం గ్రామంలో ప్రెస్ మీట్ నిర్వహించబడింది. శ్రీమతి బాడే చెన్నమ్మ, ఆమె కుటుంబ సభ్యులు, వివిధ ప్రజా సంఘాలు, హక్కుల సంఘాల నాయకులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు, భూములకు సంబంధించిన చారిత్రక ఆధారాలు, సదాబైనామా పత్రాలు, పాత సాగు వివరాలు, రెవెన్యూ రికార్డులు మరియు భూసేకరణకు సంబంధించిన పత్రాలను సమగ్రంగా పరిశీలించి, నిష్పక్షపాత విచారణ జరపాలని వారు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

### బాధితురాలు వెల్లడించిన భూముల వివరాలు

శ్రీమతి బాడే చెన్నమ్మ గారు తెలిపిన వివరాల ప్రకారం, గుమ్మడం గ్రామ శివారు పరిధిలోని సర్వే నంబర్లు 676, 677, 678లో మొత్తం 27.30 ఎకరాల వ్యవసాయ భూమి తమ కుటుంబానికి పూర్వీకుల నుంచి సంక్రమించినదని పేర్కొన్నారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, ఆమె మామగారి తండ్రి సుమారు 1930 సంవత్సరం నుంచే ఈ భూములను సాగు చేసుకుంటూ వచ్చారని, అనంతరం 1970 సంవత్సరంలో వెట్టి చాకిరీకి సంబంధించిన కుటుంబ నేపథ్యంతో సదాబైనామా ద్వారా భూములపై హక్కులు తమ కుటుంబానికి సంక్రమించినట్లు తెలిపారు. ఈ భూములకు సంబంధించిన హక్కులు మరియు అర్హతలను మండాది కృష్ణారెడ్డి తమ కుటుంబ సభ్యులకు బదిలీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ వివరాలన్నింటినీ సంబంధిత పత్రాలు, చారిత్రక ఆధారాలు మరియు ప్రభుత్వ రికార్డుల ద్వారా ధృవీకరించి, చట్టప్రకారం తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రజా సంఘాల ప్రతినిధులు కోరారు.

### ప్రధాన ఆరోపణలు

1. వ్యవసాయ భూమిలో అనుమతి లేకుండా ప్రవేశించి జోక్యం చేసుకోవడం

బాధితురాలి ఫిర్యాదు ప్రకారం, 03-10-2026న ఆమె వ్యవసాయ భూమిలోకి కొందరు వ్యక్తులు అనుమతి లేకుండా ప్రవేశించి జోక్యం చేసుకున్నట్లు ఆరోపించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించాలని కోరారు.

2. సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసి భూమి హద్దుల్లో జోక్యం చేసుకోవడం

తన అనుమతి లేకుండా వ్యవసాయ భూమిలో సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసినట్లు బాధితురాలు ఆరోపించారు. సంబంధిత రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, పాత రికార్డులు, అధికారిక హద్దులు మరియు ప్రస్తుత భూమి పరిస్థితిని పరిశీలించాలని డిమాండ్ చేశారు.

3. 05-10-2026న శనగ పంట ధ్వంసం చేసి భూమిని స్వాధీనం చేసుకున్నారనే ఆరోపణబాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, 05-10-2026న కొందరు వ్యక్తులు తన అనుమతి లేకుండా భూమిలోకి ప్రవేశించి సాగులో ఉన్న శనగ పంటను ధ్వంసం చేశారని, సర్వే నంబర్లు 676, 677, 678లోని మొత్తం 27.30 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా లేదా తమ పరిధిలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టి, పంట నష్టం, భూమి హద్దులు, ప్రస్తుత భూమి పరిస్థితి మరియు సంబంధిత వ్యక్తుల పాత్రను పరిశీలించాలని కోరారు. ఆరోపణలు నిర్ధారణ అయిన పక్షంలో బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, వర్తించే నిబంధనల ప్రకారం బాధితురాలికి పరిహారం లేదా ఇతర ఉపశమనం అందించే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

### +ా.వీం.చీశీ.44, తేదీ 08-02-1966పై పరిశీలనకు విజ్ఞప్తి

సంబంధిత ప్రాజెక్టు భూముల విషయంలో +.ా.వీం.చీశీ.44, తేదీ 08-02-1966, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (ాఔణ), ప్రాజెక్ట్స్ వింగ్ ఉత్తర్వుల వర్తింపును అధికారులు పరిశీలించాలని ప్రెస్ మీట్‌లో పాల్గొన్నవారు కోరారు.




ప్రాజెక్టు కోసం సేకరించిన భూములను వాస్తవంగా నీటిలో మునిగే వరకు సాగు చేసుకునేందుకు అనుమతించిన అంశానికి సంబంధించిన ఉత్తర్వులు, భూసేకరణ పత్రాలు, పాత సాగు ఆధారాలు, సదాబైనామా పత్రాలు మరియు రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. భూముల భూసేకరణ స్థితి, అసలు యాజమాన్య హక్కులు, నీటిలో మునిగిన పరిస్థితి మరియు సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల పరిధిని చట్టప్రకారం నిర్ధారించి, అందుబాటులో ఉన్న ఆధారాల మేరకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

### బాధితురాలికి మరియు కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలి

వితంతువు శ్రీమతి బాడే చెన్నమ్మ గారికి, ఆమె ఒక్కగానొక్క అవివాహిత కుమారుడికి మరియు ఇతర కుటుంబ సభ్యులకు ఎలాంటి బెదిరింపులు, వేధింపులు లేదా ప్రాణహాని కలగకుండా సంబంధిత పోలీసు అధికారులు అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. భూములకు సంబంధించిన వివాదం నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబం చట్టబద్ధమైన మార్గాల్లో తమ హక్కులను పరిరక్షించుకునేలా అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

### ప్రెస్ మీట్‌లో పాల్గొన్నవారు

1. బాధితురాలు మరియు కుటుంబ సభ్యులు: శ్రీమతి బాడే చెన్నమ్మ గారు, ఆమె ఒక్కగానొక్క అవివాహిత కుమారుడు మరియు ఇతర కుటుంబ సభ్యులు. 2. తెలంగాణ న్యాయవాదుల వర్గం: తెలంగాణ హైకోర్టుకు సంబంధించిన సీనియర్ న్యాయవాదులు సైఫుద్దీన్, బాలకృష్ణ. 3. భారత సుప్రీంకోర్టు న్యాయవాదుల వర్గం: సీనియర్ న్యాయవాది అడ్వకేట్ సూర్య జెట్టి, అడ్వకేట్లు ఆనంద్, ప్రవీణ్. 4. బీసీ సంఘం: రాష్ట్రస్థాయి నాయకులు అవిటి నరసింహ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు. 5. న్యాయ సేవా సమితి సొసైటీ: రాష్ట్ర అధ్యక్షులు కె. యల్లస్వామి మరియు కార్యవర్గ సభ్యులు. 6. మిత్ర లీడర్స్ అసోసియేషన్: రాష్ట్ర అధ్యక్షులు సహదేవ్, అంజి, కావలి రాజు మరియు కార్యవర్గ సభ్యులు. 7. మైనారిటీ సంఘం: రాష్ట్రస్థాయి నాయకులు ఎం.డి. మునాఫర్, ఎం.డి. మౌలాలి, ఖదీర్ మరియు ఇతర సభ్యులు. 8. ఎస్సీ సంఘం: రాష్ట్రస్థాయి నాయకులు ప్రేమ్ కుమార్, శివ, భగవతి మరియు ఇతర సభ్యులు. 9. లంబాడీ పోరాటాల హక్కుల సమితి: రాష్ట్రస్థాయి నాయకులు రాజు, మోతీలాల్ మరియు కార్యవర్గ సభ్యులు. 10. వికలాంగుల హక్కుల సంఘం: రాష్ట్రస్థాయి నాయకులు శ్రీనివాస్, శివ మరియు ఇతర సభ్యులు. 11. మాదిగ దండోరా సంఘం: రాష్ట్రస్థాయి నాయకులు హనుమంతు, ఇంద్ర, మనోజ్ మరియు ఇతర సభ్యులు. 12. రాస్తా వాల్మీకి బోయ హక్కుల పోరాట సమితి: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర నరసింహ, తిమ్మప్ప, పరమేష్ మరియు కార్యవర్గ సభ్యులు. 13. సీనియర్ సిటిజన్స్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్: రాష్ట్ర కార్యదర్శి అశోక్ దెబ్బడి మరియు ఇతర కార్యవర్గ సభ్యులు. 14. అరుణోదయ కల్చరల్ ఫెడరేషన్ (ాాజఖీ): రాష్ట్రస్థాయి నాయకులు బస్వరాజు, ఆంజనేయులు. 15. తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ (ఀఖఖీ): రాష్ట్రస్థాయి నాయకులు కార్తీక్, శ్రీకాంత్. 16. సర్వీస్ ఫర్ జస్టిస్ జాయింట్ యాక్షన్ కమిటీ: రాష్ట్రస్థాయి నాయకులు రాజేష్, సాయికుమార్. 17. తెలంగాణ వితంతువుల జాయింట్ యాక్షన్ కమిటీ: ప్రతినిధులు గోవిందమ్మ, చంద్రమ్మ మరియు ఇతర సభ్యులు. 18. గుమ్మడం గ్రామస్తులు: స్థానిక గ్రామస్తులు మరియు సమాజ ప్రతినిధులు. 19. సుభాష్ చంద్రబోస్ ఫౌండేషన్: జాతీయ అధ్యక్షులు మోతిరెడ్డి మల్లారెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు. 20. బ్రాహ్మణ హక్కుల పోరాట సమితి: పూర్ణ చంద్రరావు మరియు ఇతర ప్రతినిధులు.

### ప్రజా సంఘాల ప్రధాన డిమాండ్లు

1. నిష్పక్షపాత విచారణ: వ్యవసాయ భూమిలో జోక్యం, సరిహద్దు రాళ్ల ఏర్పాటు, శనగ పంట ధ్వంసం మరియు భూమి స్వాధీనానికి సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి. 2. పూర్వీకుల భూముల హక్కుల పరిశీలన: సర్వే నంబర్లు 676, 677, 678లోని మొత్తం 27.30 ఎకరాల భూములకు సంబంధించిన సదాబైనామా పత్రాలు, పాత సాగు ఆధారాలు, రెవెన్యూ రికార్డులు మరియు ఇతర చెల్లుబాటు అయ్యే ఆధారాలను పరిశీలించాలి. 3. క్షేత్రస్థాయి సర్వే: భూముల అధికారిక హద్దులు, ప్రస్తుత స్థితి, భూసేకరణ వివరాలు మరియు సంబంధిత రికార్డులను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలి. 4. శనగ పంట నష్టంపై చర్యలు: 05-10-2026న జరిగినట్లు ఆరోపిస్తున్న పంట ధ్వంసం మరియు భూమిలో జోక్యంపై విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. 5. ప్రభుత్వ ఉత్తర్వుల పరిశీలన: +.ా.వీం.చీశీ.44, తేదీ 08-02-1966 వర్తింపును సంబంధిత రికార్డుల ఆధారంగా పరిశీలించి, చట్టప్రకారం నిర్ణయం తీసుకోవాలి. 6. పరిహారం మరియు ఉపశమనం: పంట నష్టం లేదా ఇతర నష్టం నిర్ధారణ అయిన పక్షంలో, వర్తించే చట్టాలు మరియు నిబంధనల ప్రకారం పరిహారం లేదా తగిన ఉపశమనం అందించే అంశాన్ని పరిశీలించాలి. 7. ప్రాణ, ఆస్తి రక్షణ: బాధితురాలు, ఆమె కుమారుడు మరియు కుటుంబ సభ్యులకు అవసరమైన పోలీసు రక్షణ కల్పించాలి. 8. కాలపరిమితితో చర్యలు: సంబంధిత అధికారులు విచారణను ఆలస్యం చేయకుండా, నిబంధనల ప్రకారం తగిన సమయంలో నిర్ణయం తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి.

### తుది విజ్ఞప్తి

ఒక వితంతువు కుటుంబానికి సంబంధించిన పూర్వీకుల వ్యవసాయ భూముల సమస్యను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా నిష్పక్షపాతంగా విచారణ జరిపి చట్టప్రకారం న్యాయం చేయాలని ప్రెస్ మీట్‌లో పాల్గొన్న న్యాయవాదులు, ప్రజా సంఘాల నాయకులు, హక్కుల సంఘాల ప్రతినిధులు మరియు గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. సర్వే నంబర్లు 676, 677, 678లోని మొత్తం 27.30 ఎకరాల భూముల చరిత్ర, సదాబైనామా పత్రాలు, పాత సాగు వివరాలు, భూసేకరణ రికార్డులు మరియు సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులను సమగ్రంగా పరిశీలించి, బాధిత కుటుంబానికి వర్తించే చట్టాల ప్రకారం న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, 05-10-2026న శనగ పంట ధ్వంసం చేసి భూమిని స్వాధీనం చేసుకున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిర్ధారణ అయిన పక్షంలో బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, బాధితురాలు మరియు ఆమె కుటుంబ సభ్యులకు ప్రాణ, ఆస్తి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

# భక్తి పారవశ్యంలో అమ్మవారి నవరాత్రి పూజలు

## మార్కండేయ స్వామి ఆలయంలో బాలా త్రిపురసుందరి అలంకారం..

## పాండురంగ శివాలయంలో శైలపుత్రి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**ఆలంపూర్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని భక్త మార్కండేయ స్వామి ఆలయం, శ్రీ పాండురంగ శివాలయాల్లో అమ్మవారికి విశేష అలంకరణలు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగే పద్మశాలీ మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో శ్రీ రాజరాజేశ్వరి దేవిని మొదటి రోజు శ్రీ బాలా త్రిపురసుందరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా శ్రీ పాండురంగ శివాలయంలో స్వకులశాలి సమాజం మహిళా మండలి ఆధ్వర్యంలో అమ్మవారిని శైలపుత్రి దేవిగా అలంకరించి భక్తిప్రపత్తులతో పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు.

**(బాలా త్రిపురసుందరి దేవి..**

**బాల్యంలోనే అపారమైన దైవశక్తికి ప్రతీక)**

శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి శ్రీ బాలా త్రిపురసుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బాలా త్రిపురసుందరి అమ్మవారు శ్రీలలితా త్రిపురసుందరి దేవి యొక్క బాలరూపంగా శ్రీవిద్యా సంప్రదాయంలో పూజలందుకుంటారు. 'బాలా' అంటే బాలిక అని అర్థం. బాలరూపంలో ఉన్నప్పటికీ అపారమైన జ్ఞానం, శక్తి, దైవకరుణకు ప్రతీకగా అమ్మవారిని భక్తులు ఆరాధిస్తారు. అలాగే ఈ అలంకారం మనకు ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది. వయస్సుతో సంబంధం లేకుండా స్వచ్ఛమైన మనసు, మంచితనం, ధైర్యం, జ్ఞానం ప్రతి ఒక్కరిలోనూ వికసించాలి అనేదే ఆ సందేశం. పిల్లలకు బాలా త్రిపురసుందరి రూపం అమాయకత్వం, మంచి ఆలోచనలు, విద్యపై ఆసక్తిని గుర్తుచేస్తుంది. పెద్దలకు ఆత్మవిశ్వాసం, మనశ్శాంతి, ఆధ్యాత్మిక చింతన ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. అదేవిధంగా మహిళలు అమ్మవారిని పూజిస్తూ కుటుంబ సుఖశాంతులు, పిల్లల విద్యాభివృద్ధి, ఆరోగ్యం, సంతోషం కలగాలని ప్రార్థిస్తారు. బాలా త్రిపురసుందరి అమ్మవారి ఆరాధనలో భక్తి, పవిత్రత, జ్ఞానం ప్రధానమైనవిగా భావిస్తారు. బాలరూపంలో కొలువుదీరిన జగన్మాతను దర్శించుకోవడం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుంది.



**(శైలపుత్రి దేవి.. ప్రకృతి శక్తికి, స్థిరత్వానికి ప్రతీక)**

శ్రీ పాండురంగ శివాలయంలో అమ్మవారు శైలపుత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. 'శైల' అంటే పర్వతం, 'పుత్రి' అంటే కుమార్తె. పర్వతరాజైన హిమవంతుని కుమార్తె కావడంతో అమ్మవారికి శైలపుత్రి అనే పేరు వచ్చింది. దుర్గాదేవి తొమ్మిది రూపాలైన నవదుర్గల్లో శైలపుత్రి మొదటి రూపంగా పూజలందుకుంటారు. అలాగే పురాణ సంప్రదాయం ప్రకారం, శైలపుత్రి దేవి పార్వతీదేవి స్వరూపం. అమ్మవారు వృషభ వాహనంపై దర్శనమిస్తూ ఒక చేతిలో త్రిశూలం, మరొక చేతిలో కమలం ధరించిన రూపంలో ప్రసిద్ధి చెందారు. త్రిశూలం ధైర్యానికి, దుష్టశక్తులపై పోరాడే శక్తికి ప్రతీకగా భావిస్తారు. కమలం పవిత్రతకు, ఆధ్యాత్మిక వికాసానికి సంకేతంగా నిలుస్తుంది. వృషభం స్థిరత్వం, సహనం, ధర్మబద్ధమైన జీవనాన్ని గుర్తుచేస్తుంది. అదేవిధంగా శైలపుత్రి అమ్మవారి ఆరాధన మనిషి జీవితంలో దృఢమైన సంకల్పం, సహనం, ప్రకృతిపై గౌరవం ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది. పిల్లలకు ఈ రూపం ధైర్యంగా ఉండటం, మంచి మార్గంలో నడవటం, పెద్దలను గౌరవించడం వంటి విలువలను నేర్పుతుంది. మహిళలకు కుటుంబ బాధ్యతలను ఆత్మవిశ్వాసంతో నిర్వర్తిస్తూ, కష్టసమయాల్లో ధైర్యంగా నిలబడాలనే స్ఫూర్తిని అందిస్తుంది. పెద్దలకు ఓర్పు, స్థిరమైన ఆలోచన, ధర్మమార్గంలో నడవాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తుంది. ఈ నవరాత్రుల మొదటి రోజున శైలపుత్రి అమ్మవారిని పూజించడం



ద్వారా భక్తులు తమ జీవితాల్లో శాంతి, ధైర్యం, స్థిరత్వం కలగాలని ప్రార్థిస్తారు. ప్రకృతిని గౌరవించడం, కుటుంబ బంధాలను కాపాడుకోవడం, మంచి ఆలోచనలతో ముందుకు సాగడం వంటి విలువలను అమ్మవారి రూపం మనకు బోధిస్తుంది.

**(భక్తి, సంప్రదాయం..**

**మహిళా మండళ్ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు)**

గద్వాల పట్టణంలోని ఈ రెండు ఆలయాల్లో మహిళా మండళ్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు దసరా నవరాత్రుల ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పాయి. బాలా త్రిపురసుందరి దేవి జ్ఞానం, పవిత్రత, బాల్యంలోని స్వచ్ఛతను గుర్తుచేస్తే, శైలపుత్రి దేవి ధైర్యం, స్థిరత్వం, ప్రకృతి శక్తిని ప్రతిబింబిస్తుంది. అదేవిధంగా అమ్మవారి ఒక్కో రూపం ఒక్కో గొప్ప సందేశాన్ని అందిస్తూ భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతుంది. నవరాత్రులు కేవలం పూజలకే పరిమితం కాకుండా, మనలోని మంచితనాన్ని పెంపొందించుకోవడానికి, కుటుంబంలో ప్రేమానురాగాలను పంచుకోవడానికి, సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందించుకోవడానికి స్ఫూర్తినిస్తాయి. మహిళలు భక్తితో నిర్వహించే ఈ పూజలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో విశేష పాత్ర పోషిస్తున్నాయి.

# రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు కేజీబీవీ నర్వ విద్యార్థినుల ఎంపిక

## - ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో నర్వ కేజీబీవీ ప్రతిభ

## - అండర్-14, 19 విభాగాల్లో సత్తా చాటిన గ్రామీణ ఆణిముత్యాలు

**నర్వ అక్టోబర్ 11 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా మక్తల్‌లో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి రోడ్డు సైక్లింగ్ పోటీల్లో కేజీబీవీ నర్వ విద్యార్థినులు అద్భుతమైన క్రీడా ప్రతిభను కనబరిచారు. ఈ పోటీల్లో అండర్14 విభాగంలో అవంతి ప్రథమ స్థానం సాధించగా, అండర్19 విభాగంలో శిరీష ప్రథమ స్థానం, లతకుమారి తృతీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.మహబూబ్‌నగర్ జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ, పీడీ వేణు, నారాయణపేట జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన మక్తల్‌లోని ఎల్లమ్మకుంటకొత్త గార్లపల్లి రోడ్డులో 14, 17, 19 సంవత్సరాల లోపు బాలబాలికలకు 5 కిలోమీటర్ల రోడ్డు సైక్లింగ్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో కేజీబీవీ నర్వ విద్యార్థినులు తమ ప్రతిభను చాటుకుని పతకాలు సాధించడంతో పాటు, ఈ నెల చివరి వారంలో సిద్దిపేటలో జరగనున్న రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా కేజీబీవీ నర్వ పీఈటీ జి. త్రివేణి మాట్లాడుతూ, విద్యార్థినులు క్రీడల్లో చూపిన ప్రతిభ పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. పాఠశాల ఎస్ఓ శిరీష, ఉపాధ్యాయ బృందం విజేతలను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో రాణించి మరిన్ని పతకాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థినుల విజయానికి కృషి చేసిన పి.ఈ.టి.త్రివేణి ని పాఠశాల ఎస్.ఓ శిరీష ప్రత్యేకంగా అభినందించారు.



# దేవి నవరాత్రుల సందర్భంగా, గ్రామంలో కొలువుదీరిన దుర్గమ్మ తల్లి...

# మూడోసారి కొలువుదీరిన అమ్మవారు.. బాలా త్రిపుర సుందరిగా తొలి దర్శనం








**చిన్నంబావి, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండలవ్యాప్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శరన్నవరాత్రుల ఆరంభాన్ని పురస్కరించుకుని ఆలయాలు, ప్రత్యేక పూజా మండపాలను విద్యుత్ దీపాలు, పూల అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, ఆధ్యాత్మిక వాతావరణం నడుమ విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, కలశ స్థాపన తదితర పూజా కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. నవరాత్రుల తొలిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వడంతో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో గ్రామస్తుల సహకారంతో దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠను మూడోసారి ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ప్రతిష్ఠతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కదంబం, రవ్వ కేసరిని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో ఉత్సవాల్లో భాగస్వాములై వేడుకలను వైభవంగా నిర్వహించారు. భజనలతో ఆధ్యాత్మిక సందడి. పెంచికలపాడు భజన బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తి గీతాలు, భజనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ వేడుకల్లో భవానీ మాత యువజన బృందం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి సేవలో తరించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, భక్తుల రాకతో ఉత్సవ ప్రాంగణం సందడిగా మారింది. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించేందుకు భవానీ మాత యువజన బృందం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజూ అమ్మవారికి వివిధ అలంకరణలు, ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. భక్తులకు అమ్మవారి దర్శనంతోపాటు అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయనున్నారు. గ్రామ ప్రజల సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు కృషి చేస్తున్నారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.

# చిన్నారుల్లో తెలంగాణ సంస్కృతి స్ఫూర్తిని నింపాలి!

## - దక్ష స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్







**మహబూబ్‌నగర్, అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను భావితరాలకు పరిచయం చేస్తూ, చిన్నారుల్లో మన సంస్కృతిపై అవగాహన పెంపొందించడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని 49వ డివిజన్‌లో ఉన్న దక్ష స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. పాఠశాల యాజమాన్యం శ్రీ ఆంజనేయులు ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తన డివిజన్‌లో దక్ష స్కూల్ వంటి మంచి విద్యాసంస్థను ఏర్పాటు చేసి, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యను అందించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. విద్యతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల సమగ్ర వికాసానికి పునాది వేయవచ్చన్నారు. విద్యతోపాటు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కూడా ముఖ్యమేనని ఆయన స్పష్టం చేశారు. బతుకమ్మ వంటి పండుగలు తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో ముడిపడిన మన జీవన విధానానికి ప్రతీకలని తెలిపారు. ఇలాంటి వేడుకల్లో చిన్నారులను భాగస్వాములను చేయడం వల్ల మన సంస్కృతి గొప్పతనం వారికి అర్థమవుతుందని అన్నారు. పాఠశాల దినదినాభివృద్ధి సాధించాలని, విద్యార్థులు విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యాసంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆంజనేయులును అభినందించారు. బతుకమ్మ నవరాత్రులను మహిళలు, చిన్నారులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అందరూ ఆనందోత్సాహాలతో, సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఆయన కోరారు. పాఠశాల స్థాయిలో నిర్వహించే ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యత, సాంస్కృతిక విలువలు, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిం చేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

# చిన్నంబావికి దశాబ్దం.. ఇంకా తీరని అభివృద్ధి కల





**- పదేళ్లయినా అద్దె భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు**
**-పోలీస్‌స్టేషన్‌కు సొంత భవనం ఏదీ? ప్రభుత్వ ఆస్పత్రి ఎక్కడ?**

**చిన్నంబావి, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)**

పదేళ్ల ప్రస్థానం.. పరిష్కారం కాని సమస్యలు! తెలంగాణలో కొత్త జిల్లాలు, మండలాల ఏర్పాటుతో పాలన ప్రజలకు చేరువ కావాలనే లక్ష్యం నిర్దేశించుకున్నారు. ఇందులో భాగంగా 2016 అక్టోబరు 11న ఆవిర్భవించిన చిన్నంబావి మండలం నేటితో దశాబ్ద కాలాన్ని పూర్తి చేసుకుంది. మండలం ఏర్పడిన తొలినాళ్ల నుంచి ప్రజల్లో అభివృద్ధిపై ఎన్నో ఆశలు నెలకొన్నాయి. కానీ పదేళ్లు గడిచినా.. కొన్ని కీలకమైన మౌలిక వసతులు ఇంకా అందుబాటులోకి రాలేదు. ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడం, మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం, ఉన్నత విద్యకు అవసరమైన సంస్థల కొరత వంటి సమస్యలు ప్రజలను వెంటాడుతున్నాయి. దశాబ్ద ఉత్సాహం ఓవైపు.. తీరని అభివృద్ధి అవసరాలు మరోవైపు అన్నట్లుగా మండల పరిస్థితి కనిపిస్తోంది.

## పోలీస్‌స్టేషన్ పరిస్థితి దయనీయం!

ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్‌స్టేషన్‌కే సరైన భవనం లేకపోవడం గమనార్హం. ప్రస్తుత భవనం పైకప్పు నుంచి వర్షపు నీరు కారుతుండటంతో సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. వర్షాలు, ఈదురుగాలుల సమయంలో కార్యాలయంలోకి నీరు చేరుతుండటంతో విధుల నిర్వహణకు ఆటంకాలు కలుగుతున్నాయని చెబుతున్నారు. మండలానికి అనువైన సొంత పోలీస్‌స్టేషన్ భవనాన్ని నిర్మించి, అవసరమైన సదుపాయాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రి ఎప్పుడు?

అనారోగ్య సమస్యలు తలెత్తితే మెరుగైన వైద్యం కోసం ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి లేకుండా మండలంలో ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుంది. అత్యవసర సమయాల్లో సకాలంలో వైద్యం పొందేందుకు అవకాశం కలుగుతుంది. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యా సంస్థల కోసం ఎదురుచూపులు

మండలంలో విద్యా సదుపాయాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీఎస్) ఏర్పాటు చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు. ఉన్నత చదువుల కోసం విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గాలంటే స్థానికంగానే నాణ్యమైన విద్యా సంస్థలు అందుబాటులోకి రావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. అదేవిధంగా రైతులకు పంటల సాగు, తెగుళ్లు, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అద్దె భవనాలకే పరిమితమైన పాలన!

మండలం ఏర్పడి పదేళ్లు పూర్తయినా పలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేటు భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ప్రభుత్వ శాఖలకు సొంత భవనాలు లేకపోవడం వల్ల కార్యాలయాల నిర్వహణ, ప్రజలకు సేవలందించే విషయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. అన్ని శాఖలకు అవసరమైన భవనాలు నిర్మించి, ఒక క్రమబద్ధమైన పరిపాలనా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే స్థానిక వ్యాపారాలకు ఊతమిచ్చేలా ప్రభుత్వ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అభివృద్ధి దిశగా అడుగులు పడేనా?

ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా భావించిన చిన్నంబావి ప్రస్తుతం ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి దిశగా సాగుతోంది. అయితే ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించినప్పుడే మండల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుంది. పదేళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు మండలంలోని సమస్యలపై సమీక్ష నిర్వహించి, ప్రాధాన్య క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## దశాబ్ద కాలం గడిచింది.. ఇకనైనా మార్పు రావాలి!

చిన్నంబావికి సొంత ప్రభుత్వ భవనాలు, మెరుగైన వైద్య సేవలు, నాణ్యమైన విద్యా సదుపాయాలు, రైతులకు అవసరమైన వ్యవసాయ సేవలు అందుబాటులోకి రావాలని ప్రజలు ఆశిస్తున్నారు. మండల ఆవిర్భావంతో మొదలైన అభివృద్ధి ఆకాంక్షలు కార్యరూపం దాల్చి, రాబోయే రోజుల్లో చిన్నంబావి అన్ని రంగాల్లో ముందుకు సాగాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# పెబ్బేరులో ఘనంగా దశాబ్ది వేడుకలు



**పెబ్బేరు అక్టోబర్11 ప్రజాజ్యోతి**

పెబ్బేరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పట్టణ మండల అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి, వనం రాములు యాదవ్, ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించి కేసీఆర్ నిరంజన్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ మండల అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి స్వపరిపాలనను అందించిన కేసీఆర్, జిల్లాలను పునర్వ్యవస్థీకరించి సుపరిపాలను అందించారు.10 జిల్లాలను 33 జిల్లాలు చేయడం ద్వారా అధికార వికేంద్రీకరణ జరిపి, ప్రజల ముంగిటికే పాలన తీసుకొచ్చింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం.కొన్ని దశాబ్దాలుగా ఆయా ప్రాంతాల ప్రజలకు ఉన్న ఆకాంక్షలను నెరవేరుస్తూ... కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడమే కాదు, ఆ ప్రాంత విశిష్టత ఉట్టిపడేలా జిల్లాలకు నామకరణం చేశాడు.జిల్లా కేంద్రాలకు వెళ్లేందుకు గతంలో 100150 కిలోమీటర్లు ప్రయాణించాల్సిన పరిస్థితి మారి, నేడు జిల్లా కేంద్రాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణలోని నలుమూలల ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభమయ్యాయి, వైద్య, విద్యా సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత వచ్చింది, గడపగడపకు సంక్షేమం అందింది అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ హరి శంకర్ నాయుడు, మన్యం సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ విశ్వరూపం, బిఆర్ఎస్ నాయకులు వడ్డే ఈశ్వర్, పెద్దింటి వెంకటేష్, రాజశేఖర్, చిన్న ఎల్లారెడ్డి, ఎద్దుల సాయినాథ్, పరుశురాం, రాజశేఖర్, సాయిరెడ్డి, శేఖర్ గౌడ్, వీర బొజా చారి, జూదం వెంకటేష్, బాలస్వామి యాదవ్, సహదేవుడు, గోపి బాబు, మోహన్,మధు, గారంగుల శీను, నాగిరెడ్డి, రామకృష్ణ, గోవిందు, భారతి, శేఖర్ ఆచారి, గణేష్, సాయి, అచారి, షేక్సురేష్, రమేష్,కరణ్, కురుమన్న, హమాలి సంఘం నాయకులు షకీల్, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం కావాలి

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

## బంగ్లా లక్ష్మీకాంతారెడ్డి

**నర్వ అక్టోబర్ 11 ప్రజా జ్యోతి**

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధంగా వాళ్ళని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి బంగ్లాల సింగాంత రెడ్డి పేర్కొన్నారు, ఆదివారం నలుగు మండల కేంద్రంలోని తన నివాసం వద్ద ఏర్పాటుచేసిన బూతులే వాళ్ళ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టభద్రుల ఓట్లే కీలకమని తెలిపారు, నియోజకవర్గంలోని పట్టభద్రుల ఓట్లను నమోదు చేయించాలని సూచించారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు కాలేదనిఎండగట్టారు, అంతకంటే ముందు రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనటువంటి పేట లలిత వెంకట్ రెడ్డి గారిని మండల బిజెపి కార్యకర్తలు మర్యాదపూర్వకంగా శాలువాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అజిత సింహారెడ్డి, నాయకులు శ్రీధర్ శెట్టి, విజయ్, ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నర్వలో భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు

## - నర్వలో దేవి మండపం వద్ద భజనలు చేస్తున్న భక్తులు

**నర్వ అక్టోబరు 11 ప్రజా జ్యోతి**

దేవీ దసరా నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా నర్వ మండల కేంద్రంతోపాటు లంకాల, పాత చెడు ఉండే కోడ్, తదితర గ్రామాలలో ఆదివారం రాత్రి వరకు ప్రత్యేక పూజలతో దేవీ నవరాత్రి ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా జరుపుతున్నారు, ఈ సందర్భంగా ఆయ గ్రామాల్లోని ప్రత్యేకంగా మండపాల వద్ద గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి మాత అంబా భవాని, విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలను జరుపుతున్నారు, ఈ కార్య క్రమాలలో ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ఢిల్లీకి డాక్టర్.ఎస్.ఎ.సంపత్ కుమార్ ..!

## - ఎస్. ఐ .ఆర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయంటూ సి .ఈ .సి తీరుపైనిరసన

**ఆలంపూర్ అక్టోబర్ 11(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

ఏఐసీసీ పిలుపు మేరకు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఢిల్లీలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ ఢిల్లీకి బయలుదేరారు. అదే విధంగా ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తీరును నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులతో కలిసి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ పాల్గొననున్నారు. ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కుల పరిరక్షణ అంశాలపై కాంగ్రెస్ పార్టీ తన నిరసనను తెలియ జేయనుంది.






# అయ్యవారిపల్లిలో రూ.60 కోట్లతో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం

## - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ నెల 15న రైతు విజ్ఞాన కేంద్రానికి భూమిపూజ.



**అక్టోబర్11 ప్రజాజ్యోతి**



వనపర్తి నియోజకవర్గ రైతుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చే దిశగా అయ్యవారిపల్లి గ్రామంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ఈ కేంద్రం ఏర్పాటుకు సంబంధించి గ్రామంలోని ప్రభుత్వ భూమిని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 280, 281, 164లో ఉన్న 86 ఎకరాల ప్రభుత్వ భూమిలో సుమారు 40 ఎకరాల్లో ఈ కేంద్రాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. సుమారు రూ.60 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఈ కేంద్రం వనపర్తి నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కేంద్రంలో వ్యవసాయ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో వివిధ పంటలపై పరిశోధనలు నిర్వహించడంతో పాటు సేంద్రియ వ్యవసాయం, నూతన పంటల సాగు విధానాలు, నేల స్వభావానికి అనుగుణంగా పంటల ఎంపిక, నాణ్యమైన విత్తనాల వినియోగం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే వ్యవసాయ అధికారులు, ఏఈఓలకు శిక్షణ అందించి రైతులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ నెల 15వ తేదీన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవితో పాటు జిల్లాకు చెందిన మంత్రులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. భూమిపూజ అనంతరం రైతులతో నేరుగా మాట్లాడే కార్యక్రమం కూడా ఉంటుందని పేర్కొన్నారు. ఈ రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటుతో ఆధునిక వ్యవసాయ పద్ధతులు రైతులకు అందుబాటులోకి రావడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రైతన్నల అభివృద్ధికి ఈ కేంద్రం కీలకంగా నిలుస్తుందని మీడియా సమావేశంలో తెలిపారు.

# 24 రాష్ట్రాలు.. 250 మంది బాక్సర్లు..

## పీఎన్‌సీఈలో జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఘన ముగింపు!

- జే పి ఎన్ సి ఈ లో అట్టహాసంగా ముగిసిన సీనియర్ మెన్స్ ఓపెన్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు
- ముఖ్య అతిథిగా హాజరైన నేషనల్ ప్రెసిడెంట్ ఐ ఏ బి ఎఫ్ ప్రెసిడెంట్ రాకేష్ మిశ్రా
- నా జీవితంలో మరచిపోలేని రోజు జేపీఎన్సీ చైర్మన్ రవి కుమార్



**మహబూబ్‌నగర్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో):** జాతీయ స్థాయి క్రీడా పోటీలకు వేదికగా నిలిచిన జేపీఎన్‌సీఈ లో సీనియర్ మెన్స్ ఓపెన్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు అట్టహాసంగా ముగిశాయి. దేశవ్యాప్తంగా 24 రాష్ట్రాల నుంచి సుమారు 250 మంది బాక్సర్లు పాల్గొనడంతో పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. ప్రతిభావంతులైన క్రీడాకారులు రింగ్‌లో హోరాహోరీగా తలపడుతూ తమ పంచ్ పవర్‌ను ప్రదర్శించారు. ఈ ఛాంపియన్‌షిప్ ముగింపు కార్యక్రమానికి ఇండియన్ అమెచ్యూర్ బాక్సింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు రాకేష్ మిశ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల నిర్వహణతో జేపీఎన్‌సీఈ క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందే దిశగా ముందడుగు వేసింది.

### 24 రాష్ట్రాల నుంచి క్రీడాకారుల రాక

దేశంలోని 24 రాష్ట్రాల నుంచి 250 మంది బాక్సర్లు ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడం పోటీల ప్రాధాన్యతను చాటిచెప్పింది. వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ విజయం కోసం పోటీపడ్డారు. క్రీడాకారుల ఉత్సాహం, పోటీల నిర్వహణ, జాతీయ స్థాయి ప్రతినిధుల హాజరుతో కార్యక్రమం సందడిగా సాగింది. జాతీయ స్థాయి పోటీలను నిర్వహించడం ద్వారా



స్థానిక క్రీడాకారులకు స్ఫూర్తి కలగడంతోపాటు, జాతీయ క్రీడా వేదికపై మహబూబ్‌నగర్‌కు గుర్తింపు లభించే అవకాశాలు మెరుగుపడనున్నాయి.

### నా జీవితంలో మరచిపోలేని రోజు:

### జేపీఎన్‌సీఈ చైర్మన్ రవికుమార్

ఈ సందర్భంగా జేపీఎన్‌సీఈ చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి సీనియర్ మెన్స్ ఓపెన్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌ను విజయవంతంగా నిర్వహించడం తన జీవితంలో మరచిపోలేని రోజుగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. 24 రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు తరలివచ్చి పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల నిర్వహణ సంస్థకు గర్వకారణమని, భవిష్యత్తులోనూ క్రీడలకు ప్రోత్సాహం అందించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన అభిప్రాయపడ్డారు.

### క్రీడా రంగంలో జేపీఎన్‌సీఈకి ప్రత్యేక గుర్తింపు

జాతీయ స్థాయి పోటీల నిర్వహణతో విద్యాసంస్థలు కేవలం విద్యకే పరిమితం కాకుండా, క్రీడాకారుల ప్రతిభను వెలికితీసే వేదికలుగా కూడా నిలవగలవని ఈ ఛాంపియన్‌షిప్ చాటిచెప్పింది. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతోపాటు, జాతీయ స్థాయిలో ప్రతిభను నిరూపించుకునేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయి. 24 రాష్ట్రాల నుంచి వచ్చిన 250 మంది బాక్సర్ల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసిన ఈ ఛాంపియన్‌షిప్ జేపీఎన్‌సీఈ క్రీడా ప్రస్థానంలో గుర్తుండిపోయే కార్యక్రమంగా నిలిచింది.

---

# వికలాంగుడి జీవితాన్ని ఛిద్రం చేసిన రోడ్డు ప్రమాదం.!

- ఎస్సీ కార్పొరేషన్ ఉద్యోగిపై విచారణ జరపాలి - బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి బ్యూరో):** ఇప్పటికే వికలాంగుడిగా ఉన్న ఓ వ్యక్తి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమయ్యే పరిస్థితి ఎదుర్కొంటున్న ఘటన మహబూబ్‌నగర్‌లో చోటుచేసుకుంది. కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న సయ్యద్ జహంగీర్ రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లకు ఎముకలు విరిగి తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు అధికారులను కోరుతున్నారు.

### హోండా షోరూమ్ సమీపంలో ప్రమాదం

బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 10వ తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో మహబూబ్‌నగర్‌లోని హోండా షోరూమ్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. కూలి పని ముగించుకొని వికలాంగులకు అనుకూలంగా ఉండే యాక్టివా వాహనంపై ఇంటికి తిరిగి వెళ్తున్న జహంగీర్‌ను, వెనుక నుంచి వచ్చిన ఆల్టో కారు ఢీకొట్టినట్లు వారు ఆరోపించారు. ఈ ప్రమాదంలో జహంగీర్ రెండు కాళ్లకు ఎముకలు విరిగి తీవ్ర గాయాలయ్యాయని, ప్రస్తుతం వైద్య చికిత్స అవసరమవుతోందని కుటుంబ సభ్యులు తెలిపారు.

### మద్యం సేవించి వాహనం నడిపారా.?

ఏ పి 29 ఏ వై 6134 నంబరు గల ఆల్టో కారును శ్రీనివాసులు నడుపుతున్నారని, ప్రమాద సమయంలో ఆయన మద్యం సేవించి ఉన్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి.? వాహనం ఏ వేగంతో ప్రయాణిస్తోంది.? డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడా.? అనే అంశాలపై సంబంధిత అధికారులు ఆధారాలతో విచారణ జరిపించాలని బాధిత కుటుంబం కోరుతోంది.

### ప్రభుత్వ ఉద్యోగిపై శాఖాపరమైన విచారణకు డిమాండ్

ప్రమాదానికి కారణమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీనివాసులు మహబూబ్‌నగర్ ఎస్సీ కార్పొరేషన్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నట్లు తమకు సమాచారం ఉందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి ఆయన గానీ, ఆయన కుటుంబ సభ్యులు గానీ బాధితుడిని పరామర్శించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగి అన్న కారణంతో ఎలాంటి ప్రత్యేక వెసులుబాటు కల్పించకుండా, చట్టం ముందు అందరూ సమానులేనన్న సూత్రానికి అనుగుణంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు. ఆరోపణలు వాస్తవమని విచారణలో తేలితే చట్టపరమైన చర్యలతో పాటు, వర్తించే నిబంధనల ప్రకారం శాఖాపరమైన చర్యలు కూడా తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### పని చేస్తేనే పూట గడిచే కుటుంబానికి ఇప్పుడు దిక్కెవరు.?

కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న జహంగీర్‌కు ప్రమాదం కారణంగా పని చేసుకునే పరిస్థితి లేకపోవడంతో కుటుంబ పోషణ, వైద్య ఖర్చుల భారం మరింత పెరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వికలాంగుడిగా ఉన్న వ్యక్తి మరోసారి తీవ్ర గాయాలపాలవడంతో ఆయన భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బాధితుడి పరిస్థితిని పరిశీలించాలని, ప్రమాదంపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. వైద్య ఖర్చులు, నష్టపరిహారం



తదితర అంశాల్లో చట్టప్రకారం బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా.?

ఒకవైపు తీవ్ర గాయాలతో బాధితుడు చికిత్స పొందుతుండగా, మరోవైపు కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈ ఘటనపై పోలీసు శాఖ, సంబంధిత జిల్లా అధికారులు స్పందించి వాస్తవాలను వెలికితీస్తారా.? బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారా.? అన్నది వేచి చూడాలి.